Literacy for a Billion

Movie: Venkanna Babu
Year: 1992

Song: Bham Bham Bhai Shivoham Bhaj
Lyricist:

హెహెహేయ్
భం భం భజే శివోహం భజే
సదాశివ శంభోహర
భం భం భజే శివోహం భజే
సదాశివ శంభోహర
కట్టెతో ఓనాడు గుట్టుగా నేను
కైలాసం వెళ్ళానురా
ఈ భూతి తెచ్చానురా
గుట్టుగా ఇతగాడు
చెట్టు చాటుకు పోయి
గంజాయి కొట్టాడురా
ఆ బూడిదే తెచ్చాడురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
నిద్దరోతున్నట్టి నీలకంఠుని లేపి
రుద్రాక్ష తెచ్చానురా
ఇది మోక్షాన్ని ఇచ్చేనురా
వంద్రంగి మేస్త్రితో
గుంద్రంగ చెక్కించి
రంగేసుకొచ్చాడురా
దొంగ సన్నాసి ఁడేనురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
వంధిమాగధున్ని నందినే ప్రార్థించ
అమృతం ఇచ్చేనురా
పంచామృతం తెచ్చానురా

ఒంగోలు గిత్తకే ఒంటేలు వస్తుంటే
చెంబుతో పట్టాడురా
వట్టి డంబాలు కొడతాడురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
భం భం భజే శివోహం భజే
సదాశివ శంభోహర
ఆ రామేశ్వరం వెళ్లి
రథయాత్ర చేయించి
శుద్దిగా వచ్చానురా
ప్రసాదం పులిహోర తెచ్చానురా
ఊరవతల ఉన్నట్టి
ఉడిపి హోటల్‌లోన
అన్నాన్ని కొన్నాడురా
దాన్ని పసుపుతో కలిపాడురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
నాగలోకం వెళ్లి
నాగేంద్రునడిగితే
మణి ఇచ్చి పంపాడురా
ఇందులో ఉన్నదే నా శక్తిరా
గరికదిబ్బల్లోని గాజురాయిని తెచ్చి
గారడి చేశాడురా
పరమ డోంగ్రియే ఁడురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
భం భం భజే శివోహం భజే
సదాశివ శంభోహర

Literacy for a Billion

ఆ రంభ నను
రమ్మని కబురెట్టినా సరే
రాను పొమ్మన్నానురా
అట్టి బ్రహ్మచారిని నేనురా
జయ జయ హరే
జయ శ్రీహరే
గో ంద జయ శ్రీహరే
భం భం భజే శివోహం భజే
సదాశివ శంభోహర
హేయ్ నను రెచ్చగొట్టొద్దురా
భం భం భజే
నీవు పిచ్చెక్కి అరవొద్దురా
జయ జయ హరే
ఏయ్ ఉచ్చులో పడతావురా **ఏయ్**
భం భం భజే
నీ గుట్టు బయట పెడతానురా
జయ జయ హరే
ఆగరా
భం భం
నువ్వాగరా
జయ జయ

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.